# చిన్ని మల్లె పూవులో పున్నమి జాబిల్లిలో

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

చిన్ని మల్లె పూవులో పున్నమి జాబిల్లిలో
యెటు చూసిన నీ రూపే నటియించును స్వామీ
చిన్ని మల్లె పూవులో

నీవు లేనిచోటేదీ
నేల మీద లేదూ
నీవుండని అణువేదీ
నింగిని కనరాదు (చిన్ని మల్లె పూవులో)

మనసులోనే నిను చూడని
మనుషులు వున్నారూ
మరచి అయిన నిను వీడని
నరులూ వున్నారూ (చిన్ని మల్లె పూవులో)

నీవు లేక నేను లేనూ

నేను లేక నీవు లేవూ

నీవు నేను ఒకటేనను

నిజము తెలుసు కొన్నాను

చిన్ని మల్లె పూవులో పున్నమి జాబిల్లిలో

యెటు చూసిన నీ రూపే నటియించును స్వామీ

చిన్ని మల్లె పూవులో

ఈ గీతం ఆకాశవాణి లలితసంగీతం కార్యక్రమాల్లో ప్రసారం అయ్యేది అని శ్రీమతి సరస్వతి గారు తెలియచేస్తున్నారు

Keywords: lalita sangItam, lalita sangIta pATalu, lalita sangeetam, SrImati saraswati bhaTTAr, All India Radio Yuva vANi kAryakrama prasAramulu, lalita sangeetam, light music songs from all India rADio, punnami jAbilli, cinni malle poovu, mallepUvu, nee rUpE, swami, aNuvu